# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 165 గుంటూరు, మంగళవారం 24- 02 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ఏపీ ప్రభుత్వం మరో

# కీలక నిర్ణయం..



**అమరావతి, ఫిబ్రవరి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ(సోమవారం) రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ద్వారా వివిధ శాఖల పనితీరుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, వేగం, జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు, టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ముఖ్యమైన అంశాలపై సీఎం చర్చించారు.

**ఉద్యోగుల పనితీరుకు రేటింగ్..**

ఇకపై ఉద్యోగుల పనితీరును శాస్త్రీయంగా విశ్లేషించి వారికి వెయిటేజ్ ఇస్తారు. అద్భుతమైన పనితీరు కనబరిచే అధికారులకు, సిబ్బందికి ప్రభుత్వం నుంచి అధికారికంగా అభినందన లేఖలు అందజేస్తారు. ఇది ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపుతుందని సీఎం ఆకాంక్షించారు. ఆస్పత్రుల్లో వైద్యుల కొరత లేకుండా చూడాలని, రోగులకు మెరుగైన వైద్యం అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తాగునీటి నాణ్యతను పరీక్షించేందుకు మొబైల్ ల్యాబ్స్ (సంచార ప్రయోగశాలలు) అందుబాటులోకి తేవాలని, తద్వారా పలు వ్యాధులను అరికట్టవచ్చని సూచించారు. రెవెన్యూ శాఖలో పారదర్శకత పెంచాల్సిన అవసరం ఉందని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సేవలందించేలా ఆ శాఖకు సరికొత్త రూపు తీసుకురావాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ ద్వారా ప్రతి శాఖ పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తారు. ప్రభుత్వం టెక్నాలజీ ద్వారా అందిస్తున్న సేవలను సామాన్యులు కూడా సులభంగా వినియోగించుకునేలా ప్రత్యేక అవగాహన కార్యాచరణను రూపొందించాలని ఆదేశించారు.



# పవన్ కల్యాణ్ చొరవ..

## ఏలూరు జిల్లాలో దశాబ్దాల సమస్యకు పరిష్కారం..

**ఏలూరు జిల్లా, ఫిబ్రవరి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రవాణా సమస్యకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిష్కారం చూపారు. కేవలం మూడు నెలల్లోనే ఈ డొంక రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. పవన్ కల్యాణ్ చొరవతో 3 కిలోమీటర్ల డొంక రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. రూ.లక్షల వ్యయంతో 12,500 మంది ప్రజలకు రవాణా సౌకర్యం కలగడంతో పాటూ రైతులకు ప్రయోజనకరంగా మారింది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఎర్రంపేట -- రాజవరం మధ్య నిర్మించిన 3 కిలోమీటర్ల డొంక రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. ఈ కొత్త రోడ్డు నిర్మాణంతో స్థానికులకు ఎంతో ఉపయోగపడనుంది. అలాగే రైతులు తమ పంట పొలాలకు వెళ్లడానికి, వ్యవసాయ పరికరాలను తీసుకెళ్లడానికి ఇది ఎంతో సులభతరంగా ఉండనుంది. పండిన పంటను


2లో




# నేడు ఏపీ కేబినెట్ సమావేశం..

## భూ కేటాయింపులపై నిర్ణయం..

**అమరావతి, ఫిబ్రవరి 23 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ రేపు (మంగళవారం) సమావేశం కానుంది. సీఆర్‌డీఏ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలుపనుంది. పలు సంస్థలకు భూ కేటాయిం పులపై నిర్ణయం తీసుకోనుంది. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపనుంది. సీఆర్‌డీఏ ప్రతిపాదనల్లో ఆర్ 5 జోన్ కీలక అంశంగా ఉండనుంది. గత ప్రభుత్వం ఆర్ 5 పేరుతో రాజధాని ప్రాంతంలో బయట నుంచి తీసుకువచ్చి తమ అనుచరులకు ఇళ్ల స్థలాలు కేటాయించింది. దీంతో రాజధాని అమరావతి మాస్టర్ ప్లాన్‌కు ఇబ్బంది వస్తుందని సీఆర్‌డీఏ భావిస్తోంది. తమ సొంత ప్రాంతాలకు సుదూరంగా ఇళ్ల స్థలాలు కేటాయిస్తే పేదలకు ఉపయోగం ఉండదని భావించింది. రాజధాని అమరావతిలో 5 జోన్ రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 5 జోన్‌లో గత ప్రభుత్వం వేసిన లే-ఔట్లు, భూ పంపణీనీ సీఆర్‌డీఏ రద్దు చేసింది. గత ప్రభుత్వ హయాంలో విజయవాడ, గుంటూ రులో సుమారు 50 వేల కుటుంబా లకు ఇళ్ల స్థలాలు కేటాయించారు. = 5 జోన్ వలన మొత్తం రాజధాని అమరావ తి మాస్టర్ ప్లాన్‌కు ఇబ్బంది కలిగించాలని గత ప్రభుత్వం చూసింది. ఈ ప్రతిపాదనకు అడ్డు చెప్పిన 420 మంది రైతులపై అప్పట్లో జగన్ సర్కార్ కేసులు సైతం నమోదు చేసింది. ఈ ఇళ్ల స్థలాల కేటాయింపును రద్దు చేస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసుకోనుంది. కేబినెట్ సమావేశం తర్వాత తాజా రాజకీయ పరిణామాలపై సీఎం చంద్రబాబు మంత్రుల తో చర్చించే అవకాశం ఉంది. తిరు మల లడ్డు, కల్తీ పాలపై ప్రత్యేక చర్చ జరిగే అవకాశం ఉంది.

# హెరిటేజ్‌పై ఫేక్ ప్రచారం..

## జగన్ అండ్ కో పై మంత్రి లోకేశ్ ధ్వజం

**అమరావతి, ఫిబ్రవరి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ హెరిటేజ్‌పై ఫేక్ ప్రచారం చేశారని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందపూరు డెయిరీకి హెరిటేజ్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కానీ బొత్స ఇంద్రపూర్ డెయిరీకి.. హెరిటేజ్ కో కంపెనీ అని అసత్య ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. అంత సీనియర్ నేతకు కో కంపెనీ అనే పదం ఉండదనే విషయం తెలియదా? అని నిలదీశారు. ఆయన ఇప్పటికైనా ఇందపూరు డెయిరీ హెరిటేజ్ కో ప్యాకర్ మాత్రమేనని తెలుసుకోవాలని చెప్పుకొచ్చారు. హెరిటేజ్ లిస్టెడ్ కంపెనీ అని.. తమ మీద సెబీకి కూడా జగన్ అండ్ కో ఫిర్యాదు చేశారని ప్రస్తావించారు.

**జగన్‌కి క్రికెట్ మ్యాచ్ టికెట్ కూడా తీసుకుంటా..**

వాటికి సంబంధించి ఏమైనా ఆధారాలు ఇచ్చారా? నిరూపించారా.? అని వైసీపీ నేతలపై మంత్రి లోకేశ్ ప్రశ్నల వర్షం కురిపించారు. కిలో నెయ్యి రూ.360లకు ఎక్కడ దొరుకుతుందో నిరుపించాలని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. కిలో రూ.360లకు దొరుకుతుంటే అది కల్తీ నెయ్యి మాత్రమే అవుతుందని చెప్పుకొచ్చారు. మామూలుగా మార్కెట్‌లో కిలో నెయ్యి రూ.1000ల పైన ఉందని తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లలో సాక్షి, భారతి సిమెంట్స్‌కు ప్రభుత్వం నుంచి రూ.1000 కోట్ల లబ్ధి పొందారని ఆరోపించారు. తాము ఇన్ని సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి తీసుకోలేదని స్పష్టం చేశారు. క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా ఫైనల్స్‌కు వెళ్తే ఆ మ్యాచ్ చూసేందుకు తప్పనిసరిగా వెళ్తానని తెలిపారు. అవసరమైతే జగన్ రెడ్డి వస్తానంటే ఆయనకు కూడా తానే టికెట్ తీసుకుంటానన్నారు.



**సభను ఎందుకు అడ్డుకుంటారు..**

శాసనమండలి సజావుగా జరగాలనుకున్న వైసీపీ సభ్యులు.. నాలుగు రోజులుగా ఎందుకు అడ్డుకుంటారని లోకేశ్ ప్రశ్నించారు. ఇప్పుడు బడ్జెట్ మీద చర్చ కావాలని శాసనమండలిలో వైసీపీ సభ్యులు అడగటం ఏమిటని నిలదీశారు. ఈ విషయం శాసనమండలి సమావేశాలను అడ్డుకున్నప్పుడు వైసీపీ సభ్యులకు తెలియదా? అని నిలదీశారు.

**ఎన్నికల్లో మెజారిటీ రావాలి..**

తెలుగుదేశంలో జూనియర్లు, సీనియర్ల మధ్య పూర్తి సమన్వయం ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. టీడీపీలో తనతో సహా అందరూ నేతలకు కూడా ఎన్నికల్లో మెజారిటీ రావాలని సూచించారు. అప్పుడు మాత్రమే మనం పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకోగలమని దిశానిర్దేశం చేశారు. యువగళం సమయంలో తాను అందరినీ కలిసేవాడినని.. రెండేళ్ల గ్యాప్ వచ్చిందని ప్రస్తావించారు. అందుకే మళ్లీ నేతలు, వారి కుటుంబ సభ్యులతో భేటీ అవుతున్నానని తెలిపారు. అక్కడ అసలు రాజకీయాలు చర్చించడం లేదని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.



# సోనార్ బంగ్లా సాకారం.. బెంగాల్ ప్రజలకు ప్రధాని బహిరంగ లేఖ

**న్యూఢిల్లీ: ఫిబ్రవరి 23 క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బెంగాల్ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొద్ది నెలరోజుల్లో బెంగాల్ భవితను నిర్ణయించే కీలక ఎన్నికలు జరుగనున్నాయని, భావితరాల భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రజలు వివేకవంతమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. బంగారు బంగ్లా కలల సాకారానికి తాను భరోసా ఇస్తున్నానని అన్నారు. 'జై మహాకాళి' అంటూ ప్రధాని తన లేఖను ప్రారంభించారు. 'మరి కొద్ది నెలల్లోనే బెంగాల్ భవిష్యత్తు నిర్ణయం కోబోతోంది. మీరు తీసుకునే తెలివైన నిర్ణయం పైనే భావితరాల భవిష్యత్తు, దిశానిర్దేశం ఆధారపడి ఉంటుంది. సోనార్ బంగ్లా కోసం యువకులు, పెద్దలు, మహిళలు కన్న కలలు కల్లలుగా మిగిలిపోతున్న పరిస్థితి


2లో

## పవన్ కల్యాణ్ చొరవ.. ఏలూరు జిల్లాలో దశాబ్దాల సమస్యకు పరిష్కారం..

పొలం నుంచి ఇంటికి లేదా మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో, వేగంగా తరలించే అవకాశం కలిగింది. గతంలో బురదమయంగా ఉన్న ఈ దారి ఇప్పుడు రాకపోకలకు అనువుగా మారడంతో వేలాది మంది ప్రజల రవాణా కష్టాలు తీరాయి. ఉపాధి హామీ పథకం నిధులను (రూ. లక్షల వ్యయంతో) సరైన రీతిలో వినియోగించి, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సమన్వయం, పవన్ కల్యాణ్ పర్యవేక్షణ వల్లే ఇది సాధ్యమైందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

## సోనార్ బంగ్లా సాకారం.. బెంగాల్ ప్రజలకు ప్రధాని బహిరంగ లేఖ

ఇవాళ ఉంది. వారి బాధలు నన్ను కలిచివేస్తున్నాయి. ఇందుకోసం హృదయపూర్వకంగా ఒక తీర్మానం చేసుకున్నాను. వికసత్ బంగ్లా సాధనకు నిర్ణయం తీసుకున్నాను' అని ఆ లేఖలో మోదీ పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీస్సుల బలంతో ప్రజాసంక్షేమానికి, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పాటుపడిందని, రైతుల సంక్షేమం నుంచి యవత కలల సాకారం, మహిళా సాధికారత వరకూ కృషి చేసిందని చెప్పారు. ప్రభుత్వ విధానాల వల్ల సాధించిన సానుకూల ఫలితాలను ఇవాళ ప్రజలు చూస్తున్నారని అన్నారు.
బెంగాల్ అభివృద్ధి విషయంలో మమతాబెనర్జీ ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తోందని మోదీ ఆ లేఖలో విమర్శించారు. అయినప్పటికీ ప్రజాసంక్షేమానికి కట్టుబడి కేంద్రం ముందుకు వెళ్తోందన్నారు. 'జన్-ధన్ యోజన'తో పశ్చిమబెంగాల్‌లోని సుమారు 5 లక్షల మందికి బ్యాంకు అకౌంట్లు తెరిచామని, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 85 లక్షల టాయిలెట్లను రాష్ట్రంలో నిర్మించామని చెప్పారు. చిన్న వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రూ. 2.82 లక్షల కోట్లు రుణాలిచ్చామని, 56 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు అటల్ పెన్షన్ యోజన కింద లబ్ధి చేకూర్చామని, ఉజ్వల్ యోజన కింద కోటికి పైగా ఎల్పీజీ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందించామని వివరించారు.
'నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టిన గడ్డలో ఇవాళ అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రబీంద్రనాథ్ ఠాగూర్ కలలుకన్న సోనార్ బంగ్లా ప్రమాదంలో పడింది. ఇవాళ బెంగాల్ పూర్వ గౌరవాన్ని పునరుద్ధరించాలి. మార్పు అనివార్యం. బెంగాల్ అభివృద్ధి ప్రయాణంలో అంతా కలిసిరావాలి. 2026లో వికసిత్ వెస్ట్ బెంగాల్ కోసం ప్రతినబూనుదాం' అని మోదీ ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధిలో పరిగెడుతున్న చల్లారెడ్డిపాలెం



**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** చల్లారెడ్డి పాలెం లోని సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాలతో సోమవారం గ్రామ పార్టీ అధ్యక్షులు కీర్తి పూర్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కొండయ్య సహకారంతో చల్లారెడ్డి పాలెం పంచాయితీ అభివృద్ధి పథంలో పరిగెడుతుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరిగాయని కీర్తిపూర్ణ చెప్పారు. నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి మహేంద్ర నాథ్, యువ నాయకులు గౌరీ అమర్నాథ్ సారధ్యంలో అభివృద్ధి దూసుకుపోతుందని కీర్తి పూర్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పూర్ణచంద్రరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పల్నాడులో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల.** పల్నాడు జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను కలెక్టర్ కృతిక శుక్లా స్వయంగా పర్యవేక్షించారు. పట్టణంలోని కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా గదులను పరిశీలించారు. పరీక్షలు ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు తాగునీరు వంటి కనీస వసతుల్లో ఇబ్బంది కలగకూడదని అధికారులను ఆదేశించారు.

# పర్చూరు--ఇంకొల్లు ఆర్ & బీ రోడ్డు పనులు ప్రారంభం

- పర్చూరు--ఇంకొల్లు ఆర్&బీ రోడ్డు పనులు ప్రారంభం
- తొలగనున్న వాహనదారుల,ప్రజల ఇబ్బందులు
- కాంట్రాక్టర్,శాఖల మధ్య సమన్వయం చేసిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే ఏలూరి సమీక్షతో తొలగిన అడ్డంకులు
- త్వరితగతిన పనులు పూర్తిచేసేలా కాంట్రాక్టర్ కు ఎమ్మెల్యే ఏలూరి కీలక ఆదేశాలు



**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పర్చూరు--ఇంకొల్లు ఆర్&బీ రహదారి అభివృద్ధి పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతర కృషి, అధికారులతో వరుస సమీక్షల ఫలితంగా నిలిచిపోయిన పనులు కదలికలోకి వచ్చాయి. దీంతో అనేక ఏళ్ళుగా ఎదుర్కొంటున్న వాహనదారులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ రహదారి అనేక గ్రామాలకు ప్రధాన రవాణా మార్గంగా ఉండటంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు కీలకంగా ఉంది. గత కొంతకాలంగా రహదారి దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు పలుమార్లు విజ్ఞప్తులు చేశారు.
ఈ సమస్యను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆర్&బీ అధికారులు, కాంట్రాక్టర్, సంబంధిత శాఖల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శాఖల మధ్య సమన్వయం లోపించడం, సాంకేతిక సమస్యల వల్లే పనులు ఆలస్యమవుతున్నాయని గుర్తించిన ఆయన, అడ్డంకులను తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకున్నారు.

అడ్డంకుల తొలగింపు.....

ఎమ్మెల్యే సమీక్ష అనంతరం సాంకేతిక, పరిపాలనా సమస్యలు పరిష్కారమయ్యాయి. అవసరమైన అనుమతులు, వనరుల సమీకరణపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు.

"ప్రజల సౌకర్యం ప్రథమ ప్రాధాన్యం.

ప్రజల సౌకర్యమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పనుల్లో ఎలాంటి అలసత్వం సహించం. నిర్ణీత గడువులో రహదారిని పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. పనుల పురోగతిని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని తెలిపారు.

ప్రజల్లో హర్షం....

రోడ్డు పనులు ప్రారంభం కావడంతో పర్చూరు, ఇంకొల్లు పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సమస్య పరిష్కార దిశగా అడుగులు పడటంతో స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.
పనులు పూర్తయితే రవాణా సౌకర్యం మెరుగుపడి, ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

# క్రోసూరు మండలం గరికపాడులో ప్రజల వద్దకు ప్రవీణ్

### 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు.





**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** క్రోసూరు మండలం గరికపాడులో ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు.
కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల సమస్యలను నేరుగా విని వాటి పరిష్కారం కోసం అబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.
తక్షణమే పరిష్కారమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించేలా అధికారులు పని చేయాలన్న ఎమ్మెల్యే. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలన్న ఎమ్మెల్యే. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నా రోజుల్లో కూడా నిర్విరామంగా ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని నిర్వహించడం పై హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పర్యటనను కొనసాగిస్తున్నామన్న ఎమ్మెల్యే.

## నారాయణ స్కూల్ విద్యార్థుల మంచి మనసు

### దాతల సహకారం కోరుతున్న విద్యార్థులు



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల. పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,మాచర్ల,పట్టణంలోని నారాయణ స్కూల్లో మూడో తరగతి చదువుతున్న అన్నా చెల్లి ఓరుగంటి గహన్, రెండవ తరగతి చదువుతున్న నిత్య తమ మంచి మనసును చాటుకున్నారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన చిన్నారి పునర్విక అరుదైన వ్యాధితో పుట్టడంతో పరీక్షించిన వైద్యులు వైద్యానికి 16 కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. దిక్కుతోచని చిన్నారి తల్లిదండ్రులు తమ బిడ్డను బ్రతికించాలంటూ ప్రభుత్వాన్ని ప్రజలను పలువురి ద్వారా సోషల్ మీడియా వేదికగా తమ కష్టాన్ని చెప్పుకున్నారు. సోషల్ మీడియాలో చిన్నారి అనారోగ్య పరిస్థితుల్ని చూసి చెలించిన గహన్,నిత్య చిన్నారికి తమ వంతు సహాయం అందచేద్దామని తండ్రి ఓరుగంటి పురుషోత్తంను కోరారు. ఒక చిన్న ప్రాణాన్ని కాపాడేందుకు మీ చేయూత కావాలి అని ప్లకార్డు పట్టుకొని తమ వీధులలోని ప్రతి ఇంటికి తిరుగుతూ సహాయం అభ్యర్థించారు. స్థానికులు చిన్నారికి తమ వంతు సహాయాన్ని అందజేశారు. త్వరలోనే కొంత అమౌంట్ను చేసి చిన్నారి పునర్విక వైద్య ఖర్చుల నిమిత్తం తండ్రి ఎకౌంటుకు పంపనున్నట్లు విద్యార్థుల తండ్రి పురుషోత్తం తెలిపారు. చిన్న వయసులోనే పెద్ద మనసు చాటుకున్న గహన్,నిత్యాలను స్థానికులు పలువురు అభినందిస్తున్నారు.

## అంతా నా ఇష్టం నాలుగు మండల నావే




**(క్రైమ్ కౌంటర్ )(నాయక్)** (బెల్లంకొండ )మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పంచాయతీరాజ్ ఏఈ వింత పోకడలు చూస్తుంటే ఇది ఎక్కడైనా ఉందా అనిపిస్తుంది వివరాల్లోకెళ్తే పెదకూరపాడు ని నియోజవర్గంలో పెదకూరపాడు మండలం పంచాయతీరాజ్ పనిచేస్తున్న వారు నాలుగు మండలాలు శాసిస్తూ నాలుగు మండలాలు ఎక్కడ ఏ పని జరిగిన పెదకూరపాడు మండలం పంచాయితీ రాజు ఏఈ మాత్రమే సంతకాలు చేస్తారు ఇన్చార్జి కూడా తీసుకోకుండా ఇలా చేయడం ఏమిటి అని కొందరు ప్రజలు చర్చించుకుంటున్నారు ఏది ఏమైనా పెట్టేవాడు మనవాడైతే ఎక్కడున్నా ఏ పనైనా జరుగుతుందని దానికి ఈ ఇంజనీర్ కి సరిపోతుంది సరిపోతుంది ఏమో అనుకుంటా అని బెల్లంకొండ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు అచ్చంపేట మండలానికి చెందిన పంచాయతీ రాజ్ ఏ శివయ్య ఈ మండలానికి ఇన్చార్జి ఉండగా . ఎటువంటి ఆర్డర్ లేకుండా ఎం బుక్కులు చేయడం ఏమిటి అని గుసగుసలు మొదలైనాయి 4 మండలాలకు సంబంధించి . ఎం బుక్ రికార్డు చేయడం వాటిపైన సంతకాలు చేయటం జరుగుతుంది ప్రజలు చర్చించుకుంటున్నారు ఈ విషయంపై మండల పరిషత్ అధికారి సునీత ను యువర్న కోరగా అఫీషియల్ గా ఎటువంటి ఆర్డర్లు పెదకూరపాడు పంచాయతీ రాజ్ ఏ ఈ కి మండలం బెల్లంకొండ మండలానికి ఎటువంటి సంబంధం లేదని అయినా ఆయన ఏం బుక్కులు చేయడం చేస్తున్నారని ఆమె అన్నారు

# 75 తాళ్లూరు హై స్కూల్ విద్యార్థులచే ఎక్స్పోజర్ విజిట్











క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : విద్యార్థులను"పుస్తకాల జ్ఞానం" నుండి "ఆచరణాత్మక నైపుణ్యాల" వైపు మళ్లించడానికి చేసే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం పీఎం శ్రీ పాఠశాలలో ఒకేషనల్ ఎక్స్పోజర్ విజిట్ ను 6,7,8 తరగతుల విద్యార్థులకు ఏర్పాటు చేశారు.దీనిలో భాగంగా పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్లూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గుంటూరులో 30 సంవత్సరాల తర్వాత ఏర్పాటు చేసిన "మెడ్ ఫ్యూసిన్ -మెగా మెడికల్ ఎగ్జిబిషన్" మరియు లాం లోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంను, రీసెర్చ్ విభాగమును సందర్శించడం ద్వారా అనేక విషయాలను అవగాహన చేసుకున్నారు.ఈ విజిట్ లో విద్యార్థులు విజ్ఞానం, నైపుణ్యంతో పాటు వినోదాన్ని పొందారు.ఇది పరిశ్రమల పనితీరు,ఆధునిక నైపుణ్యాలు, వృత్తిపరమైన వాతావరణం మరియు ఉపాధి అవకాశాలను నేరుగా చూసి అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని ప్రధానోపాధ్యాయులు ఎ. శ్రీనివాస రెడ్డి అన్నారు. పరిశ్రమలు లేదా కార్యాలయాలు నిజంగా ఎలా పనిచేస్తాయో కళ్లారా చూడటం, ప్రస్తుతం మార్కెట్లో ఏ నైపుణ్యాలకు డిమాండ్ ఉందో, ఏయే ఉద్యోగాలకు ఎలాంటి శిక్షణ అవసరమో తెలుసు కోవడం,తగిన కెరీర్ మార్గాన్ని ఎంచుకోవడం, పని సంస్కృతిని అర్థం చేసుకోవడం, సైద్ధాంతిక చదువుకు ఆచరణాత్మక అనుభవాన్ని జతచేసి, ఉద్యోగం పొందే అవకాశాలను పెంచుకోవడం లాంటి అంశాలను తెలుసుకుంటారని ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్ ఖనీదా,సునీత,సౌజన్యలు

అన్నారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్,ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్ ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తనపల్లి నియోజకవర్గం : సత్తెనపల్లి పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపం నందు మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్ కుమారుడు రాజీవ్ కృష్ణ నాయక్ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు సత్తనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సందర్భంగా నూతన వధూవరులకు తన ఆశీర్వాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభలో విద్యార్థులను ఆత్మీయంగా కలిసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు వేమురు నియోజకవర్గం : విద్యార్థుల కు శాసన సభ వాటి కార్యకలాపాలు పై అవగాహనా కార్యక్రమం లో భాగంగా సోమవారం వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు, మరియు గుళ్ళపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు అసెంబ్లీ ని సందర్శించారు ఈ సందర్భంగా వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు విద్యార్థులు ను ఆత్మీయంగా కలుసుకున్నారు .

# కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయం

## దుర్గి ఎంపీడీవో సుగుణ




క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా,దుర్గి మండలం కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా దళితులు,పేదల విద్యా చైతన్య కోసం చేస్తున్న కృషి,అందిస్తున్న సేవలు అభినందనీయమని దుర్గి మండల ప్రజా పరిషత్ అధికారి సుగుణ అన్నారు. సోమవారం దుర్గి ఎంపీడీవో కార్యాలయంలోని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష మోడల్ ప్రశ్నా జవాబు పత్రాన్ని ఆమెచేతుల మీదుగా ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తాళ్లూరి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా గ్రామాలలో బాలబాటల పాఠశాలలు ఏర్పాటు చేయించి బాలబాట ఉపాధ్యాయుల ద్వారా దళిత,పేద విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను ఉచితంగా అందిస్తూ,ఆర్థిక సహాయం చేస్తూ, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలలో ఐదవ తరగతి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తూ మోడల్ ప్రశ్న జవాబు పత్రాన్ని తయారు చేసి వారికి అవగాహన చేయటం జరుగుతుందని, దానిలో భాగంగానే పల్నాడు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో మోడల్ ప్రశ్న,జవాబు పత్రాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు అవగాహన చేస్తున్నామన్నారు.ఈ అవకాశాన్ని దళిత పేద,విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ దళిత పేద విద్యార్థులకు ఒక వరం అన్నారు. ఈ కార్యక్రమంలో బాలబాట దుర్గి మండల ఏసిఓ కుక్కమూడి ప్రమీల,సీనియర్ దళిత నాయకులు నాగెండ్ల కాటయ్య సిద్దెల మరియదాసు తదితరులు పాల్గొన్నారు.



మిసైల్స్ మేన్ ఎడ్యుకేషనల్ యూత్ ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ కోమటికుంట షేక్ గౌస్ సంధాని గారి ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ హసనాబాద్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అలాగే మార్చి 16వ తారీఖున పబ్లిక్ ఎగ్జామ్ రాయబోతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది

# అర్తిమళ్ళ వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే ప్రవీణ్






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : సోమవారం గుంటూరులో జరిగిన పెదకూరపాడు మండలం కంభంపాడు గ్రామ నాయకులు అర్తిమల్ల శ్రీనివాసరావు కుమారుడి వివాహ వేడుకకు సతీసమేతంగా హాజరయ్యారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ దంపతులు ఈ సందర్భంగా నూతన వధూవరులకు తమ ఆశీర్వాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు పాల్గొన్నారు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# మధ్యవర్తిత్వంలో నైపుణ్యం సాధించాలి



క్రైమ్ కౌంటర్ న్యూస్): సబ్బవరం, ఫిబ్రవరి 23 న్యాయ విద్యార్థులు మధ్యవర్తిత్వంలో (ఆర్బిట్రేషన్) నైపుణ్యం సాధించాలని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నూనెపల్లి హరినాథ్ సూచించారు. స్థానిక దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 20వ తేదీ నుంచి మూడు రోజులపాటు 'డీఎస్ఎన్ఎల్యూ- విస్ ప్రీమూట్ 2వ ఎడిషన్-2026' నిర్వహించిన మధ్యవర్తిత్వ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, మధ్యవర్తిత్వంలో నైపుణ్యం సాధించి ఈ రంగంలో నెలకొన్న లోటును భర్తీ చేయడానికి కృషి చేయాలని సూచించారు. అంతకు ముందు వీసీ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు మాట్లాడుతూ, మధ్యవర్తిత్వం ఒక సబ్జెక్టుగా అభివృద్ధి చేయాలని కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో ఇక్కడ మధ్యవర్తిత్వ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసే యోచన వుందని తెలిపారు. ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా 20 విశ్వవిద్యాలయాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి స్థానంలో రామ్ మనోహర్ లోహియా నేషనల్ లా వర్సిటీ బృందం, రెండో స్థానంలో జిందాల్ గ్లోబల్ స్కూల్ బృందం నిలిచాయి. అనంతరం విజేతలకు జస్టిస్ హరినాథ్ చేతులు మీదగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ అహుజ (సింగపూర్ ఆర్బిట్రేటర్), అంతర్జాతీయ ఆర్బిట్రేటర్ గణేశ్ చందు, వర్సిటీ ఇన్చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ విశ్వచంద్రనాథ్ మాదాసు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బూతుకురి వారి వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న డాక్టర్ గజ్జల



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** సత్తెనపల్లి రూరల్ మండలం కందుల వారి పాలెం గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు బూతుకురి కబ్బిరెడ్డి కుమారుడు నరేంద్ర రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో నాయకులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి , బూతుకురి అంజి రెడ్డి , శ్రీనివాస రావు , తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరూ బలమైన నాయకుల్ని పక్కన పెట్టిన టిడిపి ఎందుకు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ పెదకూరపాడు శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ను మరియు మాజీ మిర్చి యార్డ్ చైర్మన్ రాష్ట్ర సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి నీ తెలుగుదేశం పార్టీ ఏ పదవి లేకుండా పక్కన పెట్టడం పల్నాడు జిల్లా తెలుగు తమ్ముళ్లకు మింగుడు పడుట లేదు ఒకరు పది సంవత్సరాలు ప్రజలకు పెదకూరపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ సేవ చేస్తే మరొకరు రెండు పర్యాయాలు పోటీ చేసి ఓటమిపాలై క్రమశిక్షణకు మారుపేరు నిబద్ధత గల సీనియర్ నాయకుడిగా ఏ పార్టీ వైపు చూడకుండా వెన్న పెదకూరపాడు నియోజకవర్గంలో పల్నాడు జిల్లాలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ ఉన్నారు అయ్యా చంద్రబాబు గారు లోకేష్ బాబు గారు ఒకసారి ప్రజలు కోరుకునే వారిని మంచి పదవులతో ప్రజాక్షేత్రంలో నిలపాలని తెలుగు తమ్ముళ్లు పల్నాడు జిల్లా వ్యాప్తంగా బహిరంగంగా కోరుతున్నారు పార్టీకి మంచి చేసే వాళ్ళని పక్కన పెడితే పార్టీ నష్టపోతుందని వచ్చే ఎన్నికల్లో పల్నాడు జిల్లాలో పార్టీ ఓటమి పలు అవుతుందని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు ఇకనైనా వెంటనే వారికి వారి స్థాయికి తగ్గ పదవులు ప్రకటించి ప్రజాక్షేత్రంలో నిలవాలని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారు

# ఇసుకాసురుల దందా

**స్థానిక నేతల సహాయ సహకారాలు**

**పట్టించుకోని గనుల శాఖ అధికారులు**

**ప్రభుత్వ ఇసుక డిపోలు నిర్వీర్యం**

**అమ్మకాలు లేక నిర్వాహకులు డీలా**



**ఫిబ్రవరి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని కొందరు అభాసుబాలు చేస్తున్నారు. ఇసుక నిల్వ, అమ్మకాలకు డిపోలు ఏర్పాటు చేసినప్పటికీ వాటిని పర్యవేక్షించాల్సిన గనులు, రెవెన్యూ శాఖల అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఇసుక అక్రమార్కులు దర్జాగా వ్యాపారం సాగిస్తున్నారు. జిల్లాలోని నదుల్లో తగినంత ఇసుక నిల్వలు లేవన్న పర్యావరణ శాఖ నివేదికల ప్రకారం కూటమి ప్రభుత్వం 2024 జూలై 8వ తేదీన జిల్లాలోని అనకాపల్లి, నక్కపల్లి, అచ్యుతాపురం, చోడవరం, సబ్బవరం, మాడుగులలో ఇసుక డిపోలను టెండర్ల ద్వారా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారు. గత వైసీపీ హయాంలో నర్సీపట్నం మండలం గబ్బాడ ఇసుక డిపోలో అక్రమాలు చోటు చేసుకోవడంతో కోర్టు ఆదేశాల మేరకు ఆ డిపోను సీజ్ చేశారు. దీంతో నర్సీపట్నం మినహా మిగిలిన చోట్ల ఇసుక డిపోలను తెరచి అటు రాజమహేంద్రవరం వద్ద గోదావరి నది నుంచి, ఇటు శ్రీకాకుళం జిల్లాలో నాగావళి, వంశధార నదుల నుంచి ఇసుకను తీసుకొచ్చి డిపోల్లో విక్రయాలు చేపట్టారు. ఆరంభంలో రోజూ 20 వేల టన్నుల ఇసుక అమ్ముడుపోయేది. అయితే ఉచిత ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన గనుల శాఖ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరించడం, మరోవైపు స్థానిక నేతలు తెర వెనుక ఉండి ఇసుక అక్రమార్కులకు సహకారం అందిస్తుండడంతో ఎక్కడికక్కడ నదుల్లో ఇసుక దోపిడీ మొదలైంది. సొంత అవసరాల కోసం సమీపంలోని నదుల్లో నుంచి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లవచ్చని ప్రభుత్వం కల్పించిన వెసులుబాటును అడ్డంపెట్టుకొని, ఎక్కడపడితే అక్కడ ఇసుక తవ్వకాలు జరుపుతూ దర్జాగా అమ్ముకొని జేబులు నింపుకుంటున్నారు. ప్రధానంగా శారదా, వరహా, పెద్దేరు, తాండవ నదుల్లో పగలు, రాత్రి అన్న తేడా లేకుండా ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక డిపోలు వెలవెలబోతున్నాయి. స్థానికంగా వుండే కూటమి పార్టీలకు చెందిన కొంతమంది నేతలు, ఇసుక అక్రమార్కులకు దన్నుగా నిలుస్తూ, ప్రభుత్వ ఉచిత ఇసుక విధానాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. ఇక బహుళ అంతస్థుల భవనాలు, పరిశ్రమలు నిర్మాణం, ప్రభుత్వ పనులకు పెద్ద మొత్తంలో ఇసుక అవసరమైన వారు నేరుగా రాజమహేంద్రవరం లేదా శ్రీకాకుళం నుంచి ఇసుకను రప్పిస్తున్నారు. దీంతో టెండర్ల ద్వారా ఇసుక డిపోలను దక్కించుకొన్న వ్యాపారులు కొనుగోళ్లు లేక లబోదిబోమంటున్నారు. అనకాపల్లి, చోడవరం, మాడుగుల ఇసుక డిపోల్లో ఆరు నెలల నుంచి ఇసుక కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయి. నక్కపల్లి, అచ్యుతాపురం డిపోల నుంచి ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ నిర్మాణాలకు ఇసుకను తీసుకెళుతున్నారు. గనుల శాఖ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి, జిల్లాలోని నదుల్లో ఇసుక అక్రమ తవ్వకాలను కట్టడిచేయాలని, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేవారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మాడుగుల డిగ్రీ కళాశాలకు ఎట్టకేలకు సొంతగూడు

**18 ఏళ్ల నుంచి పరాయి పంచన తరగతులు**

**విద్యార్థులతోపాటు అధ్యాపకుల ఇబ్బందులు**

**కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం దృష్టికి సమస్య**

**ఎమ్మెల్యే బండారు కృషితో నిధులు కేటాయించిన ఎంపీ, కలెక్టర్**

**శరవేగంగా భవనాల నిర్మాణం**

**వచ్చే విద్యా సంవత్సరం నుంచి సొంత భవనాల్లో తరగతులు**



**క్రైమ్ కౌంటర్ న్యూస్):**మాడుగుల రూరల్, ఫిబ్రవరి 23 స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎట్టకేలకు పద్దెనిమిది ఏళ్ల తరువాత సొంత గూడు ఒనగూరుతోంది. సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో కోటి రూపాయల పైచిలుకు వ్యయంతో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ ఏడాది జూన్ నాటికి పనులన్నీ పూర్తిచేసి, వచ్చే విద్యా సంవత్సరం నుంచి సొంత భవనాల్లో డిగ్రీ తరగతులు నిర్వహించేలా అధికారులు కృషి చేస్తున్నారు. మాడుగులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2008లో మంజూరైంది. అప్పట్లో స్థలాన్ని ఎంపిక చేయకపోవడం, నిధులు విడుదల కాకపోవడతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల్లో తాత్కాలికంగా తరగతులను ప్రారంభించారు. సైన్స్, ఆర్ట్స్ గ్రూపులు వుండేవి. వసతి చాలకపోవడంతో ఉదయం ఉదయం 7.30 నుంచి 12.30 గంటల వరకు జూనియర్ కళాశాల, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు డిగ్రీ కళాశాల తరగతులను నిర్వహించడం మొదలుపెట్టారు. దీంతో తరగతుల వేళలు తగ్గడం, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం వంటివి లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సైన్స్ ల్యాబ్ ప్రాక్టికల్స్ కోసం చోడవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లి రావాల్సి వచ్చేంది. దీంతో పలువురు విద్యార్థులు ఇక్కడ చేరకుండగా, చోడవరం కళాశాలలో చేరడం మొదలుపెట్టారు. ఫలితంగా విద్యార్థుల సంఖ్య ఊహించినంతగా పెరగలేదు. సొంత భవనాల నిర్మాణంతోనే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని విద్యార్థులు, అధ్యాపకులు పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయితే సరైన స్థలం లభించకపోవడంతో సొంతూ గూడు ఒనగూరలేదు. ఇదే సమయంలో జూనియర్ కళాశాల యాజమాన్యం నుంచి ఒత్తిళ్లు వచ్చాయి. ఇంటర్ తరగతులను పూర్తిస్థాయిలో నిర్వహించడానికి డిగ్రీ కళాశాలను వేరేచోటుకు తరలించాలని స్పష్టం చేశారు. దీంతో 2023 జూన్ నెలలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణానికి ఆనుకొని ఖాళీగా వున్న బాలికల వసతిగృహం భవనంలోకి డిగ్రీ కళాశాలను తరలించారు. ఇక్కడ మొత్తం 12 గదులు వుండడంతో పూర్తిస్థాయిలో తరగతుల నిర్వహణకు వీలుకలిగింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో బీఎస్సీ మ్యా??థ్స్, కంప్యూటర్స్, బోటనీ, జువాలజీ, బీఏ హిస్టరీ, పాలిటిక్స్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ గ్రూపులు ఉన్నాయి. సుమారు 200 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రిన్సిపాల్తో కలిపి 12 మంది అధ్యాపకులు ఉన్నారు. రెండుపూటలా తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే ఎప్పటికైనా బాలికల వసతిగృహ భవనాన్ని ఖాళీ చేయాల్సి వస్తుందన్న ఉద్దేశంతో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కళాశాలకు సొంత భవనాల కోసం స్థలం, నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సర్వే నంబరు 261లో 3.46 ఎకరాలు, సర్వే నంబరు 262లో ఒక ఎకరాల 54 సెంట్లు.. మొత్తం ఐదు ఎకరాలను కేటాయించేలా కృషి చేశారు. భవనాలకు నిధుల కోసం కలెక్టర్ విజయకృష్ణన్తో మాట్లాడారు. గత ఏడాది ఆగస్టులో జిల్లా అ?భివృద్ధి నిధుల్లో నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ దృష్టికి కూడా తీసుకెళ్లడంతో ఆయన ఎంపీ నిధులు కోటి రూపాయిలు మంజూరు చేశారు. మొత్తం కోటి పది లక్షల రూపాయలతో సమగ్ర శిక్ష అధికారులు టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్తో భవన నిర్మాణ పనులు ప్రారంభింపజేశారు. , సర్వే నంబరు 262లోని స్థలంలో రెండు అంతస్థులతో భవనం నిర్మిస్తున్నారు. ఇందులో మొత్తం ఎనిమిది గదులు వుంటాయి. రెండో అంతస్థు శ్లాబ్ పనులు జరుగుతున్నాయి. ఈ భవనం పక్కనే ప్రిన్సిపాల్కు, ఆఫీసు కోసం చిన్నపాటి భవనం నిర్మిస్తున్నారు. ప్రహరీ గోడ, మరుగుదొడ్లు నిర్మిస్తారు. ఈ పనులన్నీ జూన్ చివరినాటికి పూర్తవుతాయని, జూలై ఒకటో తేదీ నుంచి కొత్త భవనంలో డిగ్రీ తరగతులు నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ శాస్త్రి తెలిపారు. ఇంకా ల్యాబ్లు, గ్రంథాలయం, విద్యార్థులకు డైనింగ్ హాలు, అధ్యాపకులకు స్టాఫ్ రూమ్ వంటివి నిర్మించాల్సి వుందని, వీటిని నిధుల కోసం ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

# అమరావతికి మహర్దశ.. రూ.40,887 కోట్లతో ప్రపంచస్థాయి ట్రంక్ రోడ్ల నిర్మాణం

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టింది. సుమారు రూ.40,887 కోట్ల భారీ వ్యయంతో రాజధాని ప్రాంతంలో ట్రంక్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించింది. ఈ మెగా ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకోవడానికి ప్రభుత్వం ఇప్పటికే అంతర్జాతీయ ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు జరుపుతోంది. పారదర్శకమైన విధానంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ రోడ్ల నెట్వర్క్ను అభివృద్ధి చేయడమే ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన అంశం ఇన్నర్ రింగ్ రోడ్డు . సుమారు 96 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ రహదారిని 8o4 వరుసల (లేన్లు) పద్ధతిలో అత్యంత ఆధునికంగా డిజైన్ చేశారు. ఈ రహదారి నిర్మాణం కోసం రాజధాని పరిధిలోని 26 గ్రామాల్లో భూ సమీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ భారీ కారిడార్ను ప్లాన్ చేయడం గమనార్హం.

రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై ఇటీవల అసెంబ్లీలో మాట్లాడిన మంత్రి నారాయణ కీలక అప్డేట్ ఇచ్చారు. రోడ్ల నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే రూ.18,779 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచినట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ చిత్తశుద్ధికి ఈ టెండర్ల ప్రక్రియే నిదర్శనమని, పనుల కేటాయింపులో ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా ముందుకు వెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల అమరావతి ప్రాంతంలో స్థిరాస్తి రంగానికి మరియు ఉపాధి అవకాశాలకు పెద్దపీట పడనుంది.

ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం, ఈ భారీ రోడ్ల నెట్వర్క్ అంతా 2027 నాటికి పూర్తి కావాల్సి ఉంది. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయడం ద్వారా అమరావతిని ఒక శక్తివంతమైన ఆర్థిక కేంద్రంగా మార్చాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే రాజధానిలోని వివిధ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థ మెరుగుపడటమే కాకుండా, కనెక్టివిటీ పెరిగి నగరం వేగంగా విస్తరించడానికి దోహదపడుతుంది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.